## కార్గో ఏజెంట్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

ఖలీల్‌వాడి, జూలై 27 : నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల ప్రజల నుంచి టీఎస్ ఆర్టీసీ కార్గో ఏజెంట్ల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు రీజినల్ మేనేజర్ జాని రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల కోసం ఆర్మూర్ డిపో – 7396889496, బోధన్ –9014296638, నిజామాబాద్ 1డిపో – 91542 98727, 2డిపో –7296889496, బాన్సువాడ – 9154298729, కామారెడ్డి – 9154298729, రీజినల్ కార్యాలయం – 8639963647 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.

## విశ్వవిద్యాలయాలపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఏబీవీపీ నాయకులు

డిచ్‌పల్లి, జూలై 27: విశ్వవిద్యాలయాలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంస్తున్నదని ఏబీవీపీ ఎబీవీపీ జాతీయకార్యవర్గ సభ్యుడు శివ అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ 'ఉద్యమిద్దాం' పోస్టర్లను ఏబీవీపీ –టీయూ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించి మాట్లాడారు. టీయూకి తక్కువ బడ్జెట్‌ను కేటాయించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

## విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే బడ్జెట్

కోటగిరి, జూలై 27 : రాష్ట్ర బడ్జెడ్‌లో విద్యారంగానికి బడ్జెట్ చాలా తక్కువగా కేటాయించడం సిగ్గుచేటని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు బాల్‌రాజ్ మండిపడ్డారు. కోటగిరిలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విద్యా రంగానికి కేటాయించిన బడ్జెట్.. మొత్తం వార్షిక బడ్జెట్‌తో పోలిస్తే 7.31 శాతం మాత్రమేనని, 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. 800 కోట్లపై చిలుకు స్కాలర్‌షిప్పులు, ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. టీయూకి రూ. 500 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకొన్నారని అన్నారు. సమావేశంలో నాయకులు సాయికుమార్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సెలవు పెడితే.. పాఠశాలలకు తాళ మే!

### ఇదీ ఎన్‌బురా ప్రైమరీ స్కూళ్ల దుస్థితి

డొంగ్లీ, జూలై 27: ఉపాధ్యాయులు సెలవు పెడితే.. పాఠశాలలకు తాళం వేయాల్సిన దుస్థితి మండలంలోని ఎన్‌బురాలో నెలకొన్నది. అధికారుల నిర్లక్ష్యంతో ఇలాంటి పరిస్థితి ఏర్పడుతున్నదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలో తెలుగు, ఉర్దూ మీడియం ప్రైమరీ పాఠశాలు కొనసాగుతున్నాయి. తెలుగు మీడియంలో 17 మంది, ఇంగ్లిష్ మీడియంలో 22 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. తెలుగు, ఇంగ్లిష్ మీడియంలో ఒక్కొక్కరు చొప్పున ఉపాధ్యాయులు విధులను నిర్వహిస్తున్నారు. తెలుగు మీడియం పాఠశాల ఉపాధ్యాయుడు శనివారం సెలవు తీసుకున్నాడు. దీంతో ఆ పాఠశాల బాధ్యతలను ఉర్దూ మీడియం ఉపాధ్యాయురాలికి అప్పగించారు. ఆమె మధ్యాహ్నం వరకు విధులు నిర్వహించి.. 12:22గంటలకు పాఠశాలకు తాళం వేసి వెళ్లిపోయారు. పాఠశాల మధ్యాహ్నం నుంచే బంద్ చేయడం ఏంటని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై ఎంఈవో రాములు నాయక్‌ను వివరణ కోరగా.. విషయం తెలుసుకుంటానని అన్నారు. సీఆర్పీ మారుతితో మాట్లాడగా.. తెలుగు మీడియం ఉపాధ్యాయుడు సెలవులో ఉన్నాడని, ఉర్దూ మీడియం టీచర్ మధ్యాహ్నం వరకు ఉన్నదని, మధ్యాహ్న భోజనం అనంతరం వాళ్ల బాబుకు ఆరోగ్యం బాగాలేక వెళ్లిందని తెలిపారు.



ఎన్‌బురాలోని తెలుగు మీడియం ప్రైమరీ పాఠశాలకు మధ్యాహ్నం వేసి ఉన్న తాళం

## ఆగస్టు 15 నుంచి హెల్మెట్ తప్పనిసరి

- హెల్మెట్ ధరించని వారిపై కేసులు నమోదు
- సీపీ కల్మేశ్వర్ ఆదేశాలు జారీ

వినాయక్‌నగర్, జూలై 27 : ఆగస్టు 15వ తేదీ నుంచి వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి డ్రైవింగ్ చేయాలని, లేకపోతే కేసులు నమోదు చేస్తామని సీపీ కల్మేశ్వర్ హెచ్చరించారు. ఈమేరకు ఆయన శనివారం ప్రకటన విడుదల చేశారు. నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ల పరిధిలో ఈ నిబంధనలు అమలులో ఉంటాయని తెలిపారు. ద్విచక్రవాహనదారులు తమ వ్యక్తిగత రక్షణ కోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని ఆదేశాలు జారీ చేశారు.

















